
"ఏందుకోయ్! ఇప్పుడివన్నీ...నువ్వూ నీ చాదస్తం...."

మేనేజరుగారి మొహమాటానికి పడక్కుర్చీ మెలికలు తిరిగింది.



# రసవద్గీత

ఎమ్వీయల్

"అమ్మమ్మ! అలా అనకండి మరి.... అమ్మగారికిష్టవని బంగినపల్లి, తమకిష్టవని చిన్నరసం, చిన్నబాబుకి యిష్టవని హిమాం పసందు.... అంతేగదండీ నే తెచ్చింది. కొనాలా పెట్టాలా, పెద్దల దయవల్ల తోటొకటుంది" విన్నవించాడు గుమాస్తా భద్రం.

"అయితే నీకు తోటున్నదన్నమాట!" మేనేజరు వాల్చిన నడుమెత్తేసరికి పడక్కుర్చీ మూలిగింది.

సెకనులో పదోవంతులో భయంతో, పుల్లమావిడి తిన్నట్టు పులిసిపోయింది భద్రం మనసు.

"అంతా పళ్ళతోటేనండీ! పచ్చడికాయ అసల్లేదు." రెండు చేతులూ నలపటంలో చేతిలో గీతలు పరపరలాడాయి.

"అయితే! మీరు చిన్నరసం ఆవకాయ పెట్టరన్నమాట." మేనేజరు ఆశ్చర్యపోయాడు భద్రం అజ్ఞానానికి.

"పడతామనుకోండీ.... ఇప్పటికే కాంరంగొచ్చేసింది. అందుకనీ...."

మేనేజరుకి భద్రంమీద జాలేసింది.

"సర్లే! ఈ యేటికి బజార్లో కొందాంలే. వచ్చేయేటి మాట అప్పుడు చూదాం."

"చిత్తం మరి సెలవిప్పిస్తే"

"అలాగే"

భద్రం కదల్లేదు.

"భలేవాడివోయ్! నీ ప్రమోషన్ సంగతి నా నోటితో చెబితేగాని కదలవా యేవిటి?"

"అబ్బే.... ఎంతమాట."

గేటు ఎంత తొందరగా దగ్గరవుతుందా అని ఆలోచిస్తూ భద్రం గబగబా అడుగు లేశాడు.

"చిన్నరసం బజారు కొస్తుందేమో చూస్తాండు. నాలుగయిదు రోజుల్లో ఆవ కాయ పెట్టేద్దాం.. హైదరాబాదులో మన అల్లుడుగారిక్కూడా పంపాలిమరి."

భద్రం గేటు దాటాడు. మేనేజరు మాటలు చాలా భాగం గాలిదుమ్ముకి రాలిన మావిడికాయల్లా గేటివతలే పడిపోయాయి.

* * *

క్రిస్మస్‌కి కేకులాగా, జనవరి మొదటి తేదీకి యాపిల్సులాగా,

వేసవిలో రసాలకో విలవుంది. ఓ డిగ్నిటీ వుంది. ఓ అథార్టీ వుంది. ఒక్కమాటలో చెప్పాలంటే బ్రిటిషువారి పరిపాలనా యంత్రాంగంలోని మంత్రాంగమంతా ఈ మూడింటిలో ఊరగాయలో రాలుగాయిలా బహుపసందుగా కలిసిపోయింది.

చినచేప పెదచేపకి పెదచేప పెద్దచేపకి, పెద్దచేప పే....ద్ద చేపకి బలిఅయిపోవటం ప్రకృతి ధర్మం అన్న సంగతి బ్రిటిషువాడికి బాగా తెలుసు.

ఆ ధర్మానికిని అనుగుణంగా కేకులనండి, యాపిల్సనండి, గ్రీటింగు కార్డులనండి. ఇదిగో ఈ మావిడిపళ్ళనండి— గుమాస్తా సర్పంచ్‌కిస్తే, అతగాడు సమితి పెసిడెంటుకిస్తే, ఆయన ఎమ్మెల్లేకిస్తే, వారు మంత్రిగారికిస్తే, శ్రీవారు ముఖ్యమంత్రిగారికిస్తే, అవ్వారు కేంద్రమంత్రిగారికిస్తే పరిపాలనాయంత్రాంగం నాలుగు కాళ్ళమీదా సజావుగా నడుస్తుంది. లేకపోతే ఎక్కడో దిష్టికొట్టి ఎవరికో పళ్ళు రాలిపోతాయి.

◆ ◆ ◆ ◆

భద్రం మేనేజరింటికెళ్ళే ముందు ఈ గుమాస్తా చేప జీవిస్తున్న యింటి దొరువులో చిన్న కలకలం ఏర్పడింది.

"బుజ్జికి హిమాం పసందంటే యిష్టం. రెండు పళ్ళుంచండి" శ్రీమతి భద్రం అభ్యర్థన.

సంప్రదాయ మాధురి

# మందార మకరందాలు

శ్లో॥ అరావప్యుచితం కార్యం। ఆతిథ్యం గృహ మాగతే।
ఛేత్తుః పార్శ్వగతాచ్ఛాయాం। నోప సంహరతే ద్రుమః॥

ఇంటికి వచ్చిన అతిథి శత్రువయినా ఆతిథ్యమివ్వవలెను. తనను నరకడానికొచ్చే వాడికయినా చెట్టు నీడ నివ్వడం మానుకోదుగదా!

"మన బతుక్కి హిమాం పసందొకటే తక్కువ. ఓ నెలాగితే చినుకు పడ్డాక జలాల్‌కాయలు వస్తాయి. చవగ్గా దొరుకుతాయి. అప్పుడు తీర్చచ్చులే మీ బుజ్జి బాబుగారి ముచ్చట. ముందు వాడి బాబుగాడి అవసరం తీరనీ."

భద్రం మూడు బుట్టల్లోనూ మూడు రకాల పళ్ళు శ్రద్ధాభక్తులతో సర్దుతూ ప్రమోషన్ తనకే రావాలని దేవుడికి మొక్కుకున్నాడు. ఆ మొక్కుబడి దేవుడి పటం దగ్గర అగరొత్తులు వెలిగిస్తున్న (కాబోయే హెడ్‌గుమాస్తా) భార్య చెవిన పడింది.

"పోనీ దేవుడికి నైవేద్యానికో పండుంచండి."

"పండూ అక్కర్లా పానకం అక్కర్లా. ఓ బెల్లం ముక్క నైవేద్యం పెట్టి కళ్ళు మూసుకు దణ్ణం పెట్టుకో."

ప్రమోషన్ శాస్త్రిగాడికి రానివ్వద్దనీ, యింత మంచి పళ్ళు వాడికి బజార్లో దొరకనివ్వద్దనీ. దొరికినా తనకంటే ముందు మేనేజరింటికి వెళ్ళనివ్వద్దనీ మళ్లా దేవుడికి మొక్కు....

"ఏమేవ్"

కూచుని కూచుని కాలు తిమ్మిరెక్కి కాలుందా వూడిపోయిందా అన్నంత బాధతో అరిచాడు భద్రం.

"చిన్న గుడ్డ కట్టుకున్నాను. ఇప్పుడు బయటికి రావటానికి వీల్లేదు" వంటింట్లోంచి జవాబిచ్చింది యిల్లాలు.

"నీ చిన్నగుడ్డ తగలేసిరి. ముందిలా తగలడు. ఇందులో హిమాం పసందు ఇరవై నాలుగే వున్నాయి."


శాస్త్రిగాడికి ప్రమోషను వచ్చేసినంత కంగారు మోగింది భద్రం గొంతులో.

హిమాంపసందు మరి నాలుగు తగ్గినా ఆవిడ బయటికి తగలడ దలుచుకోలేదు. మందని కట్టె పుల్లల్ని వూదుతూ కళ్ళలో పొగతో, కన్నీళ్ళతో "నేను వాటివంకే చూళ్ళేదు." అని జవాబిచ్చింది.

భద్రం మాత్రం ఎండు చితుకుల్లా మండిపోయాడు.

"ఊరేక్కే వచ్చాయా! నీ బాబుగాడి







తోటనించొచ్చాయా! రెండు నెల్ల జీతం పోసి కొన్నా. ఇంట్లో వస్తువు అజాపజా కనుక్కోటం.... ఓ యిదీ...."

భద్రం మెరుపులా వరండాలోకి వెళ్ళి ఉరుములా మారిపోయాడు.


"ఓరి వెధవా" అన్నాడు.

భద్రం కంటబడిన ఆ "ఓరి వెధవ" ఇరవై అయిదో హిమాంపసందుని చేత్తో ప్రేమగా నిమురుతూ దానిమీద బ్లేడుతో అందంగా "బుజ్జి" అని చెక్కిన తనపేరు ముద్దుపెట్టుకుంటూ ఉరుమువిని బిగుసుకుపోయాడు.

భద్రం ఒక్క అంగలో మూడుగజాలు దూకి బుజ్జి చేతిలో పండు లాక్కుని 'వెధవన్నర వెధవ' అంటూ వీపుమీద ఒక దెబ్బ, చెంపమీద అరదెబ్బ వెయ్యటం, వాడు గజేంద్ర మోక్షంలో ఏనుగులా ఆర్తనాదం చెయ్యటం, ఆ కేక విని శ్రీమతి భద్రం పోపు గరిటతోనే వరండాలోకి రావటం.

"సిగ్గు లేకుండా చిన్న గుడ్డతో వీధిలోకి తగలడతావే" అని ఆవిణ్ణీ.

"వెధవా! యేడిస్తే చంపేస్తా" అని కుర్రాణ్ణి కసురుకుని భద్రం చేతిలోని హిమాంపసందు యిరవై అయిదోపండుని బుట్టలో పడెయ్యటం, ఉత్తమ పోర్టు



శ్రీమతి ఆర్. మాధవీలత శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారికి అంకితమిచ్చిన "ఈ తరం మగువ" నవలను డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఇటీవల మద్రాసులో ఆవిష్కరించిన దృశ్యం. చిత్రంలో ఎడమనుంచి డాక్టర్ జి. లలిత (వక్త), డాక్టర్ గోపాలరెడ్డి, శ్రీ కృష్ణశాస్త్రి, శ్రీమతి మాధవీలత, శ్రీ టి. ఎస్. రాధాకృష్ణ ప్రభృతులు

ఫోలియో రాబోయే మంత్రికి ఉద్వాసన జరిగినంత తక్కువ కాలంలో జరిగిపోయాయి.

భద్రం ఆ బుట్టవంక ప్రమోషన్ ఆర్డర్ కేసి చూసినంత తృప్తిగా చూసి బుట్టలు బుజాలకెత్తుకున్నాడు.

* * *

"అమ్మగారూ"

పనిమనిషి రావులమ్మ పిలుపు విని శ్రీమతి భద్రం తపుగుతున్న అరటికాయ


# సాహితీలోకంలో నవజ్యోతులు



| | | |
|---|---|---|
| మరీచిక | ..... వాసిరెడ్డి సీతాదేవి | ......... 12.00 |
| మళ్ళీ తెల్లవారింది | ... " | ......... 6.00 |
| చందనా! ఓ చందనా!! | ... చిట్టూరెడ్డి సూర్యకుమారి | ... 7.00 |
| కనిపించని చీకటి | .... వి. రాజారామమోహనరావు | ... 5.00 |
| ప్రేమ వాహిని | .... పాటిబండ్ల విజయలక్ష్మి | ......... 8.00 |
| మళ్ళీ వచ్చిన వసంతం | .. డా॥ సి. ఆనందారామం | 8.00 |
| ఆశాలత | ... తురగా (మోచర్ల) జయశ్యామల | ..... 6.00 |
| ఋణానుబంధం | ... " | ... 9.00 |
| మణిదీపం | ..... యలమంచిలి ఝాన్సీలక్ష్మి | ..... 8.00 |
| ఇంద్రధనుస్సు | ... " " | ......... 8.00 |
| భార్యా రూపవతీ | కోమలాదేవి | ......... 9.00 |
| ప్రగతి పథంలో స్త్రీ) .. | " | ..... 10.00 |
| పురిపండా రామాయణం. | పురిపండా అప్పలస్వామి | ... 10.00 |
| పురిపండా భారతం ... | " " | ..... 10.00 |
| పురిపండా భాగవతం. | " " | ..... 10.00 |




●● ఏ రెండు పుస్తకాలు కొన్నా పోస్టేజీ ఉచితం! ●● వి.పి.పి. పద్ధతి లేదు!

# నవజ్యోతి పబ్లికేషన్స్

ఏలూరు రోడ్. విజయవాడ-2

CHANDRA







# శూన్యమునుండి వస్తువులు తీయడం

పొన్నూరు రోటరీక్లబ్‌వారు ఉచిత నేత్ర వైద్య చికిత్సా శిబిర సహాయార్థం నన్ను ఇంద్రజాల ప్రదర్శన యివ్వవలసిందిగా కోరారు.

నేను ప్రదర్శనకు అంగీకరించాను. ఆ వూరిలోని శ్రీ సుబ్బరాయ పిక్చర్ ప్యాలెస్‌లో ప్రదర్శన యేర్పాటయింది. ఆ ప్రదర్శనలో సూన్యమునుండి వస్తువులను, గడియారములను తీసి చూపడం జరిగింది. ప్రదర్శనానంతరం ఒక పెద్ద వాళ కుర్చీని చూపించి ఆ కుర్చీనుండి వస్తువులను తీసి చూపించమన్నారు.

ఆ కుర్చీ పఠములో చూపినట్లుగా వుంది. ఆ కుర్చీపై ఖాళీగావున్న టోపీని వుంచి




మంత్రదండముతో ముమ్మారు త్రిప్పి, ఆ టోపీని తీసి, ప్రేక్షకులకు చూపగా, అందులోకి అందమైనపూలగుత్తివచ్చింది అందరూ ఆశ్చర్య చకితులయ్యారు.

నిజానికి ఈ మ్యాజిక్ చేయడం చాల సులభం. ముందుగా నా సహాయకుడు రామూకు ఏం చెయ్యాలో వివరించాను. అతడు ఆ కుర్చీ వెనుకగల చిన్న మేకునకు, ఒక పూలగుత్తిని, ఎవరికీ కనిపించకుండా ఏర్పాటుచేశాడు ఆ కుర్చీ వెనక భాగం A. పఠములో చూపినట్లుగా వుంటుంది.

ఖాళీగావున్న టోపీని చూపిన తరువాత, ఆ టోపీని ఆ పూల గుత్తిపై వుంచి, నిదానంగా బొటనవ్రేలుతో, ఆ పూలగుత్తిని, టోపీలోనికి వచ్చునట్లు నేర్పుగా దూర్చాలి "L" పఠములో చూపినట్లు. ఆ తరువాత, ఆ టోపీని ప్రేక్షకులకు చూపించగా, మనము ఏర్పాటుచేసిన పూలగుత్తిని గుర్తించగలరు. ఈ పద్ధతిని జాగ్రత్తగా చేయగలిగితే, ఎంతటివారినైనా ఆశ్చర్య చకితుల్ని చేయవచ్చు.

మెజీషియన్

– కె. బి. విరాట్‌వాలా

---

ముక్కల్ని నీళ్ళ గిన్నెలో పడెయ్యటం ఆపేసింది.

"ఏవిటే! ఈ వేళప్పుడొచ్చావ్! పచ్చడేపన్నా కావాలా?"

"వద్దమ్మగారూ! పొద్దు చేలిచ్చిన కూరుందిగా."

రావులమ్మ చెంగు చాటునించి రెండు మావిడిపళ్ళు తీసింది.

"ఇమాం పసందంటమ్మగారూ! పెద్దింజినీరు గారింటో అమ్మగారిచ్చారు. నీ జనమలో తినుండవు తినూ అన్నారు. రాలుగాయి యేరుకు తినేవాళ్ళం మా కెందుకమ్మా యియ్యి....నాకా పిల్లా జెల్లాలేరు. మన బుజ్జిబాబుగారు తింటారన్దెచ్చా."

శ్రీమతి భద్రం కూర తరగటం మానేసి రావులమ్మకేసి చూస్తూ కూచుండిపోయింది. పసివాడిమీద పనిమనిషికి వున్న ప్రేమ కన్నతండ్రికి లేకపోయింది అని అనుకోవాలి అని అనుకుంది.

"బుజ్జిబాబుగారూ" రావులమ్మ కేక పెట్టింది.

బుజ్జిబాబు గోటింబిళ్ళ పట్టుకుని విసుగ్గా వచ్చాడు.

"ఆడుకుంటుంటే పిలవొద్దన్నానా."

బుజ్జిబాబు చూపు రావులమ్మ చేతిలో పళ్ళమీద పడింది.

రావులమ్మ చేయి చాచింది.

బుజ్జిబాబు గోటింబిళ్ళ కిందపడేసి రావులమ్మ చేతిలో పళ్ళు అందుకుంటూనే.

"అమ్మోవ్" అని కేకపెట్టాడు.

"ఏవిట్రా వెర్రి వెధవా! పెద్ద వాళ్ళు జడుసుకునేట్లు."

"పొద్దున్న నాన్న లాక్కున్న పండే! ఇదుగో నా పేరు. బుజ్జి బ్లేడుతో చెక్కిన తన పేరు చూపించాడు.

బేకరీలో కొన్న కేకులు క్రిస్మస్‌నాడే మళ్ళా అక్కడికే చేరినట్లు, జనవరి ఒకటో తేదీ ఉదయం కొన్న యాపిల్పు సందేశకి మళ్ళా కొట్టుకే చేరినట్లు,

గుమాస్తా భద్రం యిచ్చిన, మేనేజరు సమర్పించిన, సూపరెన్టెంటు నివేదించిన, పెద్దింజనీరు స్వీకరించిన మావిడి పళ్ళలో రెండు హిమాం పసందులు పెద్దింజనీరు గారింట్లో కూడా పనిమనిషైన రావులమ్మ ద్వారా బుజ్జిబాబుకి చేరాయి.

మేనేజరుగారి ప్రీత్యర్థం బజారంతా తిరిగి తిరిగి కొని శాస్త్రి యివ్వగా, ఆ శాస్త్రి కొడుకు చంటిబాబు బ్లేడుతో దానిమీద తన పేరు రాసుకోటం మరచిపోయినదే–బుజ్జిబాబు చేతికొచ్చిన ఆ రెండో హిమాం పసందు అన్న రహస్యం ఆ పండుకి మాత్రమే తెలుసు!

అందుకే ఆ రెండు పళ్ళూ యుగళగీతం లాగా యిలా అనుకున్నాయి.

"సృష్టిలో చిరుచేపల్లాంటి బడిపంతులుకి మరో చిరు చిరు చిరు చేపలాంటి మనిషెవడైనా మమ్మల్ని తీసుకువెళ్ళి యివ్వటవంటూ జరిగితే యిదుగో మాస్టరూ! భూమి గుండ్రంగా వుంటుందని నువ్వు చెప్పే పాఠం తప్పు. భూమి మావిడి పండులా, యాపిల్ కాయలా, క్రిస్మస్ కేకులా వుంటుందని తెలుసుకోవోయ్ భగవాన్లూ!"

